ప్రతిభ గ్రూప్స్ ప్రత్యేకం

# ఉత్పాదనాశక్తికి వాస్తవమైన గీటురాయి..?

## ఇండియన్ ఎకానమీ

### జాతీయాదాయం

**1.** దేశంలోని ఉత్పాదక వనరుల ద్వారా జనితమై ఏటా తుది వినియోగదారులను చేరే వస్తు, సేవల మొత్తం నికర విలువను జాతీయాదాయంగా నిర్వచించింది ఎవరు?
1) మార్షల్ 2) ఎ.సి. పిగూ
3) సైమన్ కుజ్నెట్స్ 4) సి.ఎస్.ఓ.

**2.** ఒక దేశ జాతీయాదాయంలో భాగంగా పరిగణించేది?
1) ఉత్పత్తి అయిన వినియోగ వస్తువుల విలువ
2) ఉత్పత్తి అయిన మూలధన వస్తువుల విలువ
3) పూర్తిగా తయారైన వస్తువుల విలువ
4) అన్ని ఉత్పత్తి కారకాలకు ఇచ్చిన ఆదాయం

**3.** ఒక దేశ ఆర్థిక వ్యవస్థ నియమిత ఆర్థిక వ్యవస్థ అయినప్పుడు?
1) ఎగుమతులు ధనాత్మకం, దిగుమతులు రుణాత్మకం
2) ఎగుమతులు, దిగుమతులు శూన్యం
3) దిగుమతులు ధనాత్మకం, ఎగుమతులు రుణాత్మకం
4) ఎగుమతులు ధనాత్మకం, దిగుమతులు శూన్యం

**4.** ఒక ఏడాది కాలంలో ఒక దేశ సరిహద్దుల లోపల ఉత్పత్తి అయిన ఉత్పత్తిని తరుగుదలతో కలిపి లెక్కిస్తే వచ్చేది?
1) స్థూల దేశీయోత్పత్తి 2) నికర జాతీయోత్పత్తి
3) నికర దేశీయోత్పత్తి 4) స్థూల జాతీయోత్పత్తి

**5.** ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయం పొందడానికి మార్కెట్ ధరల నుంచి మినహాయించాల్సినవి?
1) సబ్సిడీలు, పరోక్ష పన్నులు
2) స్థూల పరోక్ష పన్నులు
3) నికర పరోక్ష పన్నులు 4) పరోక్ష పన్నులు

**6.** కింది జాతీయాదాయ భావనల్లో తక్కువ విలువ కలిగిన జాతీయాదాయ భావన ఏది?
1) వ్యయార్హ ఆదాయం 2) వ్యష్టి ఆదాయం
3) నికర జాతీయోత్పత్తి 4) స్థూల జాతీయోత్పత్తి

**7.** ఒక దేశ జాతీయాదాయాన్ని నిర్ణయించే ముఖ్యమైన కారకం?
1) మూలధనం 2) శ్రమ
3) ప్రకృతి వనరులు 4) పైవన్నీ

**8.** కిందివాటిలో ఏ కార్యకలాపాన్ని స్థూల జాతీయోత్పత్తిని లెక్కించే సందర్భంలో పరిగణనలోకి తీసుకుంటారు?
1) విద్యార్థుల ఉపకారవేతనాలు
2) లాటరీల ద్వారా వచ్చే ఆదాయం
3) కార్మికులకు ఇచ్చే బోనస్
4) గృహిణులు చేసే ఇంటి పని

**9.** భారతదేశంలో జాతీయాదాయాన్ని మొట్టమొదట శాస్త్రీయంగా మదింపు వేసింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) పి.సి. మహలనోబిస్
3) వి.కె.ఆర్.వి. రావు 4) షిర్రాస్

**10.** ఒక దేశంలో ఉత్పత్తి కారకాల దృష్ట్యా స్థూల జాతీయోత్పత్తి రూ. 22,000 కోట్లు, సాంఘిక భద్రతా విరాళాలు రూ. 1,600 కోట్లు, కార్పొరేట్ పన్నులు రూ. 2,000 కోట్లు, పంచిపెట్టని కంపెనీ లాభాలు రూ. 1,000 కోట్లు, వ్యష్టి పన్నులు రూ. 1,800 కోట్లు, తరుగుదల ఖర్చు రూ. 2,000 కోట్లు, బదిలీ చెల్లింపులు రూ. 800 కోట్లు అయితే వ్యయార్హ ఆదాయం ఎంత?
1) రూ. 13,400 కోట్లు 2) రూ. 14,400 కోట్లు
3) రూ. 16,000 కోట్లు 4) రూ. 16,400 కోట్లు

**11.** జాతీయాదాయాన్ని ప్రస్తుత సంవత్సర ధరల్లో లెక్కిస్తే తెలిసేది?
1) నామమాత్రపు జాతీయాదాయం
2) వాస్తవ జాతీయాదాయం
3) వ్యష్టి ఆదాయం
4) కారక ధరల్లో జాతీయాదాయం

**12.** స్థూల దేశీయోత్పత్తి స్థూల జాతీయోత్పత్తి కంటే ఎప్పుడు ఎక్కువగా ఉంటుంది?
1) విదేశీ నికర కారక ఆదాయం ధనాత్మకం అయినప్పుడు
2) విదేశీ నికర కారక ఆదాయం రుణాత్మకం అయినప్పుడు
3) విదేశీ నికర కారక ఆదాయం శూన్యం అయినప్పుడు
4) పైవేవీ కాదు

**13.** వాస్తవ జాతీయాదాయంలో పెరుగుదల కంటే, జనాభాలో పెరుగుదల తక్కువగా ఉన్నప్పుడు తలసరి ఆదాయంలో ఎలాంటి మార్పు ఉంటుంది?
1) తగ్గుతుంది 2) స్థిరంగా ఉంటుంది
3) పెరుగుతుంది 4) పెరిగి, తగ్గుతుంది

★ స్థూల జాతీయోత్పత్తిలో అతి పెద్ద విభాగం?
1) ప్రభుత్వ వ్యయం 2) పెట్టుబడి
3) నికర ఎగుమతులు 4) వినియోగం
*జవాబు: 4*

★ కిందివాటిలో నిర్వచనం దృష్ట్యా జాతీయాదాయానికి సమానం కానిది?
1) జాతీయ ఉత్పత్తి 2) జాతీయ వ్యయం
3) జాతి సంపద 4) జాతి ఆదాయం
*జవాబు: 3*

★ వాస్తవ జాతీయాదాయాన్ని జనాభాతో భాగిస్తే లభించేది?
1) తలసరి ఆదాయం 2) వాస్తవ తలసరి ఆదాయం
3) వ్యయార్హ ఆదాయం 4) వ్యష్టి ఆదాయం
*జవాబు: 2*



**14.** C + I + G +(X – M) – D అనే సమీకరణం ఏం తెలుపుతుంది?
1) మార్కెట్ ధరల్లో స్థూల జాతీయోత్పత్తి
2) మార్కెట్ ధరల్లో స్థూల దేశీయోత్పత్తి
3) ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా నికర దేశీయోత్పత్తి
4) మార్కెట్ ధరల్లో నికర దేశీయోత్పత్తి

**15.** వ్యాపారవేత్తలు తమ ఆర్థిక కార్యకలాపాలను ఏ జాతీయాదాయ భావన ఆధారంగా అంచనా వేస్తారు?
1) వ్యష్టి ఆదాయం
2) వాస్తవ తలసరి ఆదాయం
3) వాస్తవ జాతీయాదాయం 4) వ్యయార్హ ఆదాయం

**16.** ఆర్థిక వ్యవస్థ ఉత్పాదనాశక్తికి వాస్తవమైన గీటురాయిగా పరిగణించేది ఏది?
1) స్థూల జాతీయోత్పత్తి 2) స్థూల దేశీయోత్పత్తి
3) వ్యష్టి ఆదాయం 4) నికర దేశీయోత్పత్తి

**17.** ఎవరి సిఫారసులపై 2011 - 12 ను ఆధార సంవత్సరంగా ఎంపిక చేశారు?
1) సురేష్ టెండుల్కర్ 2) వై.వి. రెడ్డి
3) సుందరం 4) విజయ్ కేల్కర్

**18.** భారతదేశ జాతీయాదాయానికి సంబంధించి ద్వితీయ రంగంలో అతిపెద్ద వాటాదారు ఏది?
1) తయారీ రంగం 2) నిర్మాణ రంగం
3) విద్యుత్ 4) నీటిసరఫరా

**19.** భారత జాతీయాదాయాన్ని ప్రధానంగా దేని సహాయంతో లెక్కిస్తారు?
ఎ) విలువ కూర్పు పద్ధతి బి) ఆదాయ మదింపు పద్ధతి
సి) వ్యయాల మదింపు పద్ధతి
డి) మొత్తం గణన పద్ధతి
1) ఎ, బి 2) బి, సి 3) బి, డి 4) ఎ, బి, సి, డి

**20.** ప్రస్తుతం భారతదేశ జాతీయాదాయానికి అత్యధిక వాటాను సమకూరుస్తున్న రంగం ఏది?
1) వ్యవసాయ రంగం 2) సేవారంగం
3) పారిశ్రామిక రంగం
4) వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు

**21.** భారత ప్రభుత్వం 1949 లో ఏర్పాటు చేసిన జాతీయాదాయ అంచనాల కమిటీలో సభ్యులు ఎవరు?
ఎ) డి.ఆర్. గాడ్గిల్ బి) పి.సి. మహలనోబిస్
సి) ఆర్.సి. దేశాయ్ డి) వి.కె.ఆర్.వి. రావు
1) డి, సి, ఎ 2) డి, బి, ఎ
3) బి, సి, డి 4) ఎ, బి, సి

**22.** కిందివాటిలో సరికాని అంశం ఏది?
1) ప్రస్తుతం కేంద్ర గణాంక సంస్థ భారతదేశ ఆదాయాన్ని గణిస్తోంది.
2) జాతీయాదాయం ఒక ప్రవాహ భావన.
3) జాతీయాదాయం ఒక నిల్వ భావన.
4) నిరుద్యోగ భృతి అనేది ఒక బదిలీ చెల్లింపు.

**23.** ఒక రాష్ట్రంలో ఒక సంవత్సరంలో కలిపిన స్థూల విలువ (జీవీఏ) ఉత్పత్తి చేసిన అన్ని వస్తు సేవల విలువ నుంచి దేన్ని తగ్గించినప్పుడు సమానమవుతుంది?
1) ఉత్పాదకాల విలువ 2) తరుగుదల మొత్తం
3) ఉత్పత్తి పన్నుల విలువ 4) ఉత్పాదకాల సబ్సిడీలు

**24.** ఒక దేశ జాతీయాదాయాన్ని అంచనా వేయడం వల్ల కలిగే ఉపయోగం?
1) వృద్ధి రేటును అంచనా వేయొచ్చు
2) ప్రజల జీవన ప్రమాణస్థాయిని తెలుసుకోవచ్చు
3) జాతీయ విధానాల రూపకల్పనలో ఉపయోగపడుతుంది
4) పైవన్నీ

**25.** మొదటి పంచవర్ష ప్రణాళికలో సాధించిన తలసరి ఆదాయ వృద్ధిరేటు ఎంత?
1) 3.8% 2) 2.8% 3) 2.2% 4) 1.8%

**26.** ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా నికర జాతీయోత్పత్తిని సాధారణంగా ఏమని పిలుస్తారు?
1) నికర దేశీయోత్పత్తి 2) స్థూల ఆదాయం
3) జాతీయాదాయం 4) వ్యష్టి ఆదాయం

**27.** జాతీయాదాయాన్ని ఆదాయ పద్ధతిలో గణించేటప్పుడు దేన్ని పరిగణనలోకి తీసుకోరు?
1) బాటకం 2) పింఛన్లు
3) మిశ్రమ ఆదాయం
4) పంచిపెట్టని కంపెనీ లాభాలు

**28.** భారతదేశంలో జాతీయాదాయాన్ని లెక్కించడంలో ప్రధాన అవరోధం?
1) ద్రవ్యోల్బణం 2) ద్రవ్యేతర వినియోగం
3) వినియోగం 4) పన్నుల ఎగవేత

**29.** ఒక దేశం చేసే ఉత్పత్తిలో సాధారణంగా అత్యధిక భాగం దేనికి ఉపయోగపడుతుంది?
1) ప్రయివేట్ వినియోగ వ్యయం
2) ప్రభుత్వ వినియోగ వ్యయం
3) పెట్టుబడులు 4) ఎగుమతులు

**30.** ప్రత్యక్ష పన్నులు చెల్లించక పూర్వం దేశంలో వ్యక్తులందరూ వివిధ ఆధారాల ద్వారా పొందే రాబడుల మొత్తం?
1) ప్రయివేట్ ఆదాయం 2) వ్యయార్హ ఆదాయం
3) వ్యష్టి ఆదాయం 4) వాస్తవ ఆదాయం

**31.** మూడు రంగాల నమూనా ఉన్న ఆర్థిక వ్యవస్థలో లేని రంగం ఏది?
1) గృహ రంగం 2) విదేశీ రంగం
3) ప్రభుత్వ రంగం 4) వ్యాపార రంగం

**32.** భారతదేశంలో 2016 - 17 ఆర్థిక సంవత్సర మొదటి అర్ధభాగంలో నమోదైన జీడీపీ వృద్ధిరేటు ఎంత?
1) 7.2% 2) 7.4% 3) 7.6% 4) 7.9%

**33.** ప్రపంచ ఆర్థిక వేదిక 2017, జనవరి 16 న విడుదల చేసిన సమ్మిళిత అభివృద్ధి సూచీలో భారత్ స్థానం ఎంత?
1) 58 2) 59 3) 60 4) 61

**34.** భారతదేశ ఆర్థిక సర్వే 2016 - 17 ప్రకారం 2016 - 17 లో స్థిరధరల వద్ద అంచనా చేసిన మొత్తం స్థూల దేశీయోత్పత్తి ఎంత?
1) రూ. 115.58 లక్షల కోట్లు
2) రూ. 118.65 లక్షల కోట్లు
3) రూ. 120.65 లక్షల కోట్లు
4) రూ. 121.65 లక్షల కోట్లు

**35.** 2016 - 17 లో ప్రస్తుత ధరల వద్ద నమోదైన భారతదేశ తలసరి ఆదాయం?



రచయిత
-సి.హెచ్.వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

1) రూ. 94,178 2) రూ. 1,01,818
3) రూ. 1,03,818 4) రూ. 1,05,818

**36.** 2016 - 17 ఆర్థిక సర్వే ప్రకారం 2011 - 12 స్థిర ధరల వద్ద 2015 - 16 లో భారతదేశంలో నమోదైన జీడీపీ వృద్ధిరేటు ఎంత?
1) 7.4% 2) 7.6% 3) 7.7% 4) 7.9%

**37.** భారతదేశ జాతీయాదాయానికి వ్యవసాయ రంగం సమకూరుస్తున్న వాటా?
1) స్థిరంగా ఉంది
2) దీర్ఘకాలంగా తగ్గుతూ వస్తోంది
3) నిరంతరం పెరుగుతూ వస్తోంది
4) పైవేవీ కాదు

**38.** దేశ జీవన ప్రమాణ మెరుగుదల దేని ద్వారా ఉన్నతంగా చెప్పొచ్చు?
1) స్థిర ధరల్లో తలసరి ఆదాయం
2) స్థిర ధరల్లో స్థూల జాతీయాదాయం
3) ప్రస్తుత ధరల్లో తలసరి ఆదాయం
4) స్థిర ధరల్లో నికర జాతీయాదాయం

**39.** మార్కెట్ ధరల్లో జాతీయాదాయం కంటే, స్థిర ధరల్లో జాతీయాదాయం ఎప్పుడు ఎక్కువగా ఉంటుంది?
1) ధరలు తగ్గుతున్నప్పుడు
2) ధరలు పెరుగుతున్నప్పుడు
3) ధరలు స్థిరంగా ఉన్నప్పుడు
4) వ్యయాలు మారుతున్నప్పుడు

**40.** తరుగుదల అనేది దేని కోల్పోయిన విలువ?
1) వినియోగ వస్తువులు 2) మాధ్యమిక వస్తువులు
3) చర ఆస్తులు 4) మూలధన ఆస్తులు

**41.** నాలుగు రంగాల ఆర్థిక వ్యవస్థలో ఆదాయ చక్రీయ ప్రవాహానికి చిద్రాలుగా పనిచేసేవి?
ఎ) పొదుపు బి) పన్నులు
సి) పెట్టుబడి డి) ఎగుమతులు
ఈ) దిగుమతులు ఎఫ్) ప్రభుత్వ వ్యయం
కింది కోడ్‌లను ఉపయోగించి సరైనవి ఎంపిక చేయండి.
1) ఎ, బి, సి 2) ఎ, బి, డి
3) ఎ, బి, ఈ 4) బి, సి, ఎఫ్

**42.** ఒక దేశ పౌరులు దేశం లోపలగానీ, దేశం వెలుపలగానీ ఉత్పత్తి చేసింది?
1) స్థూల దేశీయోత్పత్తి 2) స్థూల జాతీయోత్పత్తి
3) నికర దేశీయోత్పత్తి 4) విదేశీకారక ఆదాయం

### జవాబులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1-3 | 9-3 | 17-3 | 25-4 | 33-3 | 41-3 |
| 2-4 | 10-2 | 18-1 | 26-3 | 34-4 | 42-2. |
| 3-2 | 11-1 | 19-1 | 27-2 | 35-3 | |
| 4-1 | 12-2 | 20-2 | 28-2 | 36-4 | |
| 5-3 | 13-3 | 21-2 | 29-1 | 37-2 | |
| 6-1 | 14-4 | 22-3 | 30-3 | 38-1 | |
| 7-4 | 15-4 | 23-1 | 31-2 | 39-1 | |
| 8-3 | 16-1 | 24-4 | 32-1 | 40-4 | |

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net